తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాదాద్రి భువనగిరి
శనివారం 23 మే 2026
పేజీలు : 8

నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిలో
వైద్యుల నిర్లక్ష్యం

○కాన్పు కోసం వచ్చిన గర్భిణిని నల్లగొండకు రిఫర్ చేసిన వైద్యులు
○108లో సాధారణ డెలివరీ చేసిన టెక్నీషియన్ ○సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి

నాగార్జునసాగర్, మే 22 (జనంసాక్షి) : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి తీరు పేరు గోప్ప, ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇక్కడ పనిచేసే ఇంజనీర్లు, అధికారులు, కూలీలకు చికిత్స చేయడానికి ఆ నాటి ప్రధాని నెహ్రూ సతీమణి పేరిట కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రిని నిర్మించారు. నాటి నుంచి ఆరు దశాబ్దాలుగా నల్లగొండ, ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్, గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన పలువురు రోగులు ఇక్కడకు చికిత్స కోసం వచ్చేవారు. అప్పుడు డాక్టర్లందరూ అందుబాటులో ఉండి ప్రవేటుకు దీటుగా 24 గంటలు వైద్య సేవలు అందించేవారు. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో 2019లో రూ.18కోట్ల వ్యయంతో 100 పడకల సామర్థ్యంతో నూతన భవనాన్ని నిర్మించారు. ఆధునాతన వైద్య పరికరాలు సైతం సమకూర్చారు, కానీ వైద్య సేవలు మాత్రం. పీహెచ్సీ స్థాయిలో కూడా జరగడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు ఈ ఘటనే ఉదాహరణ అని చెబుతున్నారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో సాగర్ హిల్కాలనీకి చెందిన మెహరున్నీసాబేగం పురుటి నొప్పులతో ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చింది. కానీ ఇక్కడి డ్యూటీలో

మిగతా 3లో

కరెంట్ షాక్‌తో మహిళ మృతి
మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లిలో విషాదం
తల్లిగారింటికి వచ్చి తిరిగిరాని లోకాలకు

మర్రిగూడ, మే 22 (జనంసాక్షి)
మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కరుణశ్రీ (25) అనే మహిళ మృతి చెందింది.రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లేటి కృష్ణయ్య, స్వరూప దంపతుల పెద్ద కుమార్తె కరుణశ్రీ. 4 సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన గ్యార నరసింహతో వివాహం అయింది. మృతురాలికి ఇద్దరు కుమారులు సంతానం. ఎల్లమ్మ పండుగ నిమిత్తం తల్లిగారింటికి వచ్చిన కరుణశ్రీ శుక్రవారం ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా పొరపాటున విద్యుత్ తీగలను తాకింది. దీంతో తీవ్ర కరెంట్ షాక్‌కు గురై కుప్పకూలిపోయింది. ఇది గమనించిన కుటుంబ సభ్యుల్లో ఒకరు ఆమెను కరెంట్ షాక్ నుంచి రక్షించే ప్రయత్నం చేయగా వారికి కూడా తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వెంటనే కరుణశ్రీని మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కన్నతల్లి హఠాన్మరణంతో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ బి.రాంబాబు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై ఆరా తీస్తున్నారు.

ప్రీ-ప్రైమరీ స్కూళ్లను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలి
అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలు నిలిపివేయాలి : దాసరి పాండు

వార్తా లోపలి పేజీలో

ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన
మామిడి మియాజాకి
మియాజాకీ మామిడి పండ్లను కలెక్టర్ అనురాగ్ జయంతికి బహుకరించిన రైతు ఎగ్గిడి లక్ష్మణ్

యాదాద్రి, కరస్పాండెంట్ మే 22 (జనంసాక్షి)
ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన మియాజాకీ మామిడి పండ్లను శుక్రవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి కు రైతు ఎగ్గిడి లక్ష్మణ్ బహుకరించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో పన్నెండు వేల మామిడి సాగు అవుతుండగా ముఖ్యంగా బంగినపల్లి, కేసర్ దశేరి, హిమాయత్, చిన్న రసాలు, పెద్ద రసాలు సాగులో ఉన్నవి. జిల్లాలో ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతు ఎగ్గిడి లక్ష్మణ్ వ్యవసాయ క్షేత్రంలో ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన మామిడి రకమైన మియాజాకి జాతికి చెందిన దాదాపుగా 20 చెట్లను 2023 సంవత్సరంలో నాటడం జరిగింది. కాగా ఈ సంవత్సరం మొదటి పంట రావడంతో జిల్లా కలెక్టర్ గారైన అనురాగ్ జయంతికి బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారిని మాధవి, ఆలేరు క్లస్టర్ ఉద్యాన అధికారిని స్రవంతి, చౌటుప్పల్ క్లస్టర్ ఉద్యాన అధికారిని కవిత, ఉద్యాన అధికారిని టెక్నికల్ స్నేహిత పాల్గొన్నారు.

నీరు లేక అడవుల్లో మూగజీవాలు
మృత్యువాత

○వన్యప్రాణుల సంరక్షణ చట్టం కాగితాలకే పరిమితమా..
○ఒక నీటి తొట్టి ఎన్నో జీవాలకు ప్రాణం..
○వేసవిలో మూగ జీవాల కష్టాలు అధికారులకు కనిపించవా..

మణుగూరు, మే 22 (జనంసాక్షి): రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. నీళ్లు లేక మూగజీవాలు అల్లాడి పోతున్నాయి. మనషు లకి కూలర్లు ఏసిలలో హాయిగా కూర్చుంటు న్నారు. కానీ మాట చెప్పులేని మూగ జీవాలు దాహంతో విల విలలాడుతూ ప్రాణాలు విడుస్తు న్నాయి. గ్రామాల్లో చెరువులు, గుంటలు ఎండిపోయాయి. అడవుల్లో వాగులు, వంకలు కనిపించడం లేదు. పట్టణా ల్లో ప్లాస్టిక్

మిగతా 2లో

నీరు లేక అడవుల్లో మూగజీవాలు మృత్యువాత

చెత్త తప్ప నీటి తొట్లు ఎక్కడ కనిపించడం లేదు. పశువులు తిండి లేక చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయి. కోతులు నీటి కోసం ఊళ్ళల్లోకి వస్తే వాటిని కొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎక్కడ బతకాలి..? ఎలా బతకాలి..? ఒక చుక్క నీరు కూడా తాగనివ్వని మానవ జాతిని ఏమనాలి.. తినటానికి పండ్ల మొక్కలు, తాగడానికి నీటి కుంటలు ఏర్పాటు చేస్తే గ్రామాల్లోకి మేమెందుకు వస్తామని మూగ రోదన చేస్తూ దాహార్తి తీంకుండానే విగత జీవులుగా మిగిలిపోతున్నాయి.

పంచాయితీ/ మున్సిపాలిటీ పర్యవేక్షణ శూన్యం:

వేసవి తీవ్రత దృష్ట్యా అడవిలోని గ్రామాల సమీపంలోని మూగజీవాల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నేడు నిరుపయోగంగా మారాయి. మణుగూరు మండలాల్లో ఉన్న గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి కొళాయిల పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది. లక్షల రూపాయల వ్యయంతో వీటిని నిర్మించినప్ప టికీ, నిర్వహణను గాలికొదిలేయడంతో ఇవి కేవలం సిమెంట్ కట్టడాలుగానే మిగిలిపోయాయి.

దీంతో ఎక్కడ ఒక్క చుక్క నీరు కూడా లేక వెలవెలబోతున్నాయి. మూగ జీవాలు ప్రస్తుతం ఎండలు మండుతుండటంతో భానుడి ప్రతాపానికి గుంటలు, వాగులు ఎండిపోయాయి. అడవి నుంచి వచ్చే మూగజీవాలు, మేతకు వెళ్లే పశువులు తాగునీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల మేర వెతుకులాట తప్పడం లేదని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అటవీ అధికారుల నిర్లక్ష్యం:

మణుగూరు మండలంలో అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో పండ్ల మొక్కలు నాటాలని చెపుతున్న తూతూ మంత్రంగా చేస్తున్నారు.కనీసం మూగ జీవాలకు దాహార్తిని తీర్చటంలో పూర్తిగా విఫలమయ్యారు.ప్రభుత్వం మూగ జీవులకు ఒక లక్ష్యంతో పథకాలను ప్రవేశ పెడితే, క్షేత్రస్థాయిలో దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.అడవుల్లో కోతులు,జింకలు,పశువులు, పక్షులు దాహంతో చనిపోకుండా చూడడం అటవీ అధికారుల బాధ్యతే... వాటికోసం నీటి కుంటలు లేవు,అడవుల్లో సరిపడా నీరు లేదు అధికారుల పర్యవేక్షణ శూన్యం...దీంతో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. అడవుల్లో కొండ ప్రాంతాల్లో వన్య ప్రాణుల కోసం నీటి కుంటలు ఏర్పాటు చేయాలి. ట్యాంకర్ల ద్వారా నీటి తొట్టిలో గుంటల్లో నీరుని నింపాల్సిన బాధ్యత వారిదే అడవుల్లో నీటి తొట్లు కనిపించవు ఒకవేళ కనిపించిన అందులో నీరు ఉండదు. ఎవరికి చెప్పాలి..?ఎలా చెప్పాలి..? ఆ మూగ జీవాల బాధ ఎవరికి తెలుస్తోంది వాటి దాహార్తిని ఎవరు తీర్చగలరు చివరికి నీరు లేక తిండి లేక అడవిలో విగటజీవిగా మృత్యువును చేరుతోంది.

నిధులు వృథా:

ప్రతి ఏడాది వేసవి కాలం ముందుగానే వన్యప్రాణుల సంరక్షణ కోసం నీటి తొట్టి కుంటల నిర్మాణం, మరమ్మతులు చేపడతారు. అటవీశాఖ కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేసవి ముందు నీటి తొట్లు,కుంటలు నిర్మాణం కోసం ప్రతి ఏడాది రాష్ట్ర బడ్జెట్ నుంచి కంటినీజెన్సీ ఫండ్స్ వన్యప్రాణుల సంరక్షణ కింద నిధులు మంజూరు చేస్తారు. అలాగే క్యాంప్ నిధులు విడుదల చేస్తారు దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వన్య ప్రాణాల సంరక్షణ పథకాలు, ప్రాజెక్టు ఆధారంగా ప్రత్యేక గ్రాండ్ విడుదల చేస్తారు. బీట్ ఆఫీసర్ రేంజర్ రోజువారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల జంతు మరణాలపై రికార్డులు నీటి వనరుల రిపోర్టు జాడే లేదు. మూగజీవాల కోసం ఎంత ఖర్చు చేశారన్న లెక్కలు శూన్యం.

ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోకముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.నోరు లేని జీవాల దాహార్తిని గుర్తించి, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి మూగజీవాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకుల్లో నీరు నింపాలని, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మధిర, మే 22 (జనంసాక్షి):

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 10 లక్షల విలువ కలిగిన చెక్కులను మధిర పట్టణ, మండల లబ్ధిదారులకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు కోట్లాది రూపాయల చెక్కులను మంజూరు చేయించడం ద్వారా అనేక మంది ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని పేర్కొన్నారు.

ప్రజలకు అవసరమైన ప్రతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరంపల్లి చంటి,బాజీ,బండారు నరసింహారావు, నాగబోయిన రామారావు రబ్బాని, మైలవరపు చక్రి కరివేద రాంబాబు, దేవి శెట్టి రంగారావు, శ్రీనిధి అనిల్, కరివేద సుధాకర్, సాలిక సురేష్, తన్నీరు రామకృష్ణ, జమీల్ పాష, , రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి తరం కమ్యూనిస్టులకు మందడపు నాగేశ్వరరావు ఆదర్శం

నాగేశ్వరావు వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

మధిర, మే 22 (జనంసాక్షి):

పేద ప్రజల కష్టాలు గుర్తించి వారి పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించటం ద్వారా మందడపు నాగేశ్వరావు జననేతగా ఖ్యాతిపొందారని,అయన అందించిన నిస్వార్థ సేవల ఫలితంగానే మధిర పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు.గురువారం రాత్రి మండల పరిధి మల్లవరం గ్రామంలో మాజీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లవరం మాజీ ఎంపిటిసి మందడపు నాగేశ్వరరావు ఐదో వర్ధంతి మల్లవరం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.తొలుత సిపిఐ నాయకులు బీసీ కాలనీ లో నాగేశ్వరరావు విగ్రహం వద్ద ఉన్న జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు ,మల్లవరం సర్కిల్లో ఉన్న మందడపు నాగేశ్వరరావు విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా,మల్లవరం ఎంపీటీసీగా నాగేశ్వరరావు యెనలేని సేవలందించారని,పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను,యువ కమ్యూనిస్టులను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని, ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను నాగేశ్వరరావు మరింత పెంచారన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డిమాట్లాడుతూ మధిర ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణకు ఎనలేని కృషి చేసిన మందడపు నాగేశ్వరరావు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. పేదల పక్షపాతిగా, సమస్యల సాధన లక్ష్యంగా మందడపు నాగేశ్వరరావు కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు మందడపు నాగేశ్వరరావు సతీమణి రాణి, ఏనుగు గాంధీ తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు , తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ మండల నాయకులు మచ్చ వెంకటేశ్వరావు మందడపు నాగేశ్వరరావు పెద్ద కుమారుడు ధర్మతేజ కాంగ్రెస్ మండల నాయకులు కరివేద రాంబాబు సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ నల్లమల శేఖర్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి జల్ల బ్రహ్మం, రంగు నాగకృష్ణ సిరివెరి శ్రీను ఒకటో వార్డు మెంబర్ అరిగెల స్వప్న 6 వార్డ్ మెంబర్ కుటుంబరావు 7 వార్డ్ మెంబర్ ఎర్ర నాగుల చిన్న నాగమణి సిపిఐ మందడపు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు మందడపు సుజాత మందడపు ప్రఫుల్ మల్లారం గ్రామ సహాయ కార్యదర్శులు గడేపల్లి వెంకటేశ్వరరావు దాసరి ప్రకాశరావు మల్లవరం గ్రామ శాఖ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

పి.ఏ.పల్లి,మే 22(జనంసాక్షి)

కుటుంబ పోషణ కొరకు లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కానీ గుండెపోటుతో ఆ కుటుంబానికి దూరమై విగత జీవుడయ్యాడు. గుడిపల్లి ఎస్సై నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం లారీ డ్రైవర్ బీజాపూర్ జిల్లాకు చెందిన రామన్ గౌడ లారీ డ్రైవర్,విఆర్ఎల్ లాజిస్టిక్ లిమిటెడ్ కంపెనీలో విధులు నిర్వహిస్తూ విజయవాడ నుంచి హుబ్లీకి వెళుతుండగా మార్గమధ్యంలో రంగారెడ్డిగూడెం స్టేజ్ దగ్గర హార్ట్ ఎటాక్ రావడం వల్ల చనిపోయినాడు.మృతుని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాతృత్వాన్ని చాటిన శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్

వలిగొండ, మే 22(జనంసాక్షి)

ఎఫ్ ఎస్ సి ఏ వలిగొండ వారి వినతికి స్పందించిన ఎల్బీనగర్లోని శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ యాజమాన్యం తమ సేవాభావాన్ని మరోసారి చాటుకుంది. ఎఫ్ ఎస్ సి ఎ క్లబ్ వలిగొండ వారి సామాజిక బాధ్యతలో భాగంగా, వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై యుగంధర్ గౌడ్ కి బ్లూ స్టార్ బాటిల్డ్ వాటర్ డిస్పెన్సర్ (హాట్, నార్మల్ ఉ కోల్డ్ వాటర్ ఫిల్టర్) ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా, సమాజ సేవలో ముందుంటూ అవసరమైన చోట చేయూతనందిస్తున్న ఎల్బీనగర్ శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని, ఎఫ్ ఎస్ సి ఎ క్లబ్ వారు చేస్తున్న కార్యక్రమాలను స్థానికులు ,పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపి రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షుడు బత్తిని శెట్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, పోలేపాక నాగేందర్, బత్తిని బాల్ శెట్టి, వెంకటేష్, పాలకూర వెంకటేష్, జిల్లా చందు, పబ్బు వెంకట రమణ, పబ్బు శెట్టయ్య, ఎల్లంకి మురళీ, కీర్తి రమేష్, పోలేపాక బిక్షపతి , సాయిని యాదగిరి, ఎఫ్ ఎస్ సి ఎ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ల ఇండ్లలో పింఛను పరిశీలన ఆపాలి - వై విక్రమ్

ఖమ్మం, (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ప్రకారం అర్హులైన వారికి వెంటనే నూతన పెన్షన్ లు ఇవ్వాలని, పెన్షన్ 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచి ఇవ్వాలని, ఖమ్మం నగరంలో పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ధర్నా జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కోరారు. శుక్రవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో వై విక్రమ్ మాట్లాడారు. గతంలో ఎతీబ ప్రభుత్వం వున్నప్పుడు కొత్త పెన్షన్‌లు ఇవ్వలేదు అని, మేము అధికారం లోకి రాగానే కొత్త పెన్షన్ లు ఇస్తామని, ఇచ్చే పెన్షన్ పెంచి ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాల దాటిన కూడా నూతన పెన్షన్ లు ఇవ్వడం లేదు అని విమర్శించారు. 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ లు ఇస్తామని హామీ కూడా అమలుచేయడం లేదు అని ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం వేలాది మంది అర్హత వున్న వారు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే పింఛను 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచుతాం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు అధికారులు వెరిఫికేషన్ పేరుతో అర్హత కల్గిన వారిని తీసివేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పింఛను పరిశీలన కూడా మాజీ కార్పొరేటర్ల ఇండ్లలో కొద్దిమంది అధికారులు విచారణ చేస్తున్నారు అని ఆరోపించారు. కమిషనర్ వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. పింఛను వస్తున్న ఇండ్లకు అధికారులు వెళ్లి వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో ఆస్తి పన్నులు భారీగా ప్రజలపై ఆర్థిక భారాలు వేశారని వెంటనే పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. వస్తున్న ఆస్తి పన్నులు బిల్లులు చూసి సామాన్య మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజా సమస్యలపై సోమవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ధర్నా కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వై విక్రమ్ కోరారు. ఈ సమయంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, ఇప్ప భద్రం, ఉపేంద్ర నాయక్, మచ్చా సూర్యం, రవీంద్ర, హుస్సేన్, షఫీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

ఉన్న వైద్యులు మాత్రం ఇక్కడ ప్రసవం కావడం కష్టంగా ఉంది నల్లగొండకు వెళ్లాలని రిఫర్ చేశారు. దీంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు 108 అంబులెన్సు ఫోన్ చేశారు. అంబులెన్స్ లొ నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో గర్భిణికి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 అంబులెన్స్ ఈఎన్టీ రాకేష్ సదరు గర్భిణికి సాధారణ డెలివరీ చేశాడు. దీంతో ఆ మహిళ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఒక డాక్టర్ చేయలేని పనిని ఒక మాములు టెక్నీషియన్ చేయడంతో గర్భిణి కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు. వైద్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే పెద్దాసుపత్రి అని, కనీసం కాన్పులు చేయడానికి కూడా పనికి రాదా? స్థానికు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులలొ నిర్లక్ష్యం విడట్లేదు.

నొప్పులతో బాధపడుతున్నా పట్టించుకోలేదు : గర్భిణీ కుటుంబ సభ్యులు

నొప్పులతో బాధపడుతుండగా ప్రసవం కోసం ఆసుపత్రికి తీసుకువచ్చాం. డ్యూటీ డాక్టర్ కానీ, సిబ్బంది కానీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రాత్రి సమయంలో గర్భిణిని సలగొండకు తీసుకువెళ్లాలని రిఫర్ చేయడం విడ్డూరంగా ఉంది. ఒక వైద్యుడు చేయలేని పనిని ఓ సాధారణ టెక్నీషియన్ చేశాడు. 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన డాక్టర్లు ఉండటం లేదు. సిబ్బంది కూడా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

విచారణ చేపట్టాం : డాక్టర్ హరికృష్ణ, సీఎంవో

ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణిని నల్లగొండకు ఎందుకు రిఫర్ చేశారో అని డ్యూటీ డాక్టర్ను అడిగి తెలుసుకున్నాను. ఈ ఘటనపై డ్యూటీలో ఉన్న డాక్టర్, సిబ్బందిపై విచారణ చేపట్టాలి. వారి నిర్లక్ష్యం అని తేలితే చర్యలు తీసుకుంటాం డాక్టర్ హరికృష్ణ, సీఎంవో.

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారానికి జీఎంకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వినతి

యాదాద్రి, కరస్పాండెంట్ మే 22 (జనంసాక్షి)

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రయాణికులకు కనీస వసతులు కల్పించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం సికింద్రాబాద్ లోని రైలు నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం కార్యదర్శి మరియు డీజీఎం (కో-ఆర్డినేషన్) శ్రీనివాస్ మల్లాదిని, అధికారులను కలిసి, వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి రైల్వే స్టేషన్‌ను ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, భక్తులు ఉపయోగిస్తున్నారని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అక్కడ సౌకర్యాలు అత్యవసరంగా కల్పించాలని కోరారు. నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ దృష్ట్యా పద్మావతి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 12764) కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం.11020) శాతవాహన ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 12714) భద్రాచలం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం.12745) తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం.12723) ఆపాలని కోరారు. బీబీనగర్, సికింద్రాబాద్ నుండి యాదగిరిగుట్ట వరకు పొడిగించిన ఎంఎంటీఎస్ రైలు కొరకు ఇండ్లు కోల్పోయిన 70 మంది బాధితులకు న్యాయం చేయాలని, వంగపల్లి - యాదగిరి గుట్ట మధ్య ఉన్న రైల్వే అండర్‌పాస్ లేకపోవడం వల్ల దీనివల్ల నిత్యం ట్రాఫిక్ జాంలు, ప్రమాదాలు జరుగుతున్నాయని అండర్‌పాస్‌ను మంజూరు చేసి, ఆధునిక టూ వే బ్రిడ్జ్‌గా నిర్మించాలని కొరారు. ఎంపీ వినతులపై డీజీఎం మరియు జీఎం సెక్రటరీ శ్రీనివాస్ మల్లాది సానుకూలంగా స్పందించి భువనగిరి నియోజకవర్గ ప్రజల, ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజా ఉపయోగకర పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

మహేష్ ను పరామర్శన మున్సిపల్ కౌన్సిలర్లు

హాలియా, జనంసాక్షి మే 22 : గుండె సంబంధిత ఇబ్బందులతో ఇటీవల నల్లగొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌కి ఆస్పత్రిలో చేర్పించబడ్డ హాలియా మున్సిపాలిటీ పంప్ ఆపరేటర్ మహేష్‌ను హాలియా మున్సిపాలిటీ నాయకులు బుధవారం హాస్పిటల్‌లో పరామర్శ చేశారు.చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ నకిరేకంటి సైదులు, మాజార్ మొయినిద్దీన్, చెరువు పల్లి ముత్యాలు, కొమ్మనబోయిన చంద్రశేఖర్, దీపావత్ ప్రసాద్ నాయక్ ముఖ్యంగా హాజరయ్యారు. వారు మహేష్ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైనవైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు మునిసిపాలిటీ తరఫున ఆర్థిక సాయం అందజేసారు.చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, "మున్సిపాలిటీ ఉద్యోగులు మన కుటుంబమే. వారికి అవసరమైన సహాయం అందించడం మా బాధ్యత" అని పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యదర్శి మరియు ఇతర నాయకులు కుటుంబానికి తాత్కాలికంగా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యా నాయక్

పి.ఏ.పల్లి,మే 22(జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన నేతల లక్ష్మయ్య - అనిత దంపతుల ముద్దుల కూతురు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన కార్యక్రమం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పి.ఏ.పల్లి

మండల అధ్యక్షులు వల్లప్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సయ్యద్ నబీ కుమారుడు సయీద్ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న 1984-85 బ్యాచ్ క్లాస్మేట్ మిత్రులు

కల్లూరు మే 22(జనం సాక్షి)

ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణానికి చెందిన బాల్యమిత్రుడు క్లాస్మేట్ సయ్యద్ నబీ కుమారుడు సయీద్ వివాహం సందర్భంగా కల్లూరు లో శుక్రవారం రిసెప్షన్ వేడుక ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. రిసెప్షన్ వేడుకలలో1984...85 పదో తరగతి బ్యాచ్ క్లాస్మేట్ మిత్రులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాల్యమిత్రుడు క్లాస్మేట్ సయ్యద్ నబీ ని ఆప్యాయంగా పలకరిస్తూ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ రిసెప్షన్ వేడుకల్లో సందడిగా సరదాగా గడిపారు. సయ్యద్ నబీ కుమారుడు సయ్యద్ అబ్దుల్ సయీద్ వివాహము జిల్లా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం (కే ఆర్ సి) గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ గారి కుమార్తె తో ఈనెల 21వ తేదీ గురువారం సూర్యాపేట జిల్లా కాగిత రామచంద్రపురం గ్రామంలో వైభవంగా జరిగింది. ఈనేపద్యంలో22వ తేదీ శుక్రవారం కల్లూరు లోని సయ్యద్ నబీ స్వగృహంలో రిసెప్షన్ వేడుకలు, అతిథులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.తోటి క్లాస్మేట్ మిత్రులందరిని ప్రేమ పూర్వకంగా ఆహ్వానించడం తో 41 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ మేట్ మిత్రులువివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రులందరు సామూహికంగా విందు భోజనం చేసారు. రిసెప్షన్ వేడుకల్లో క్లాస్మేట్ సయ్యద్ నబి దంపతులతో పాటు బాల్య మిత్రులు షేక్ ప్యారి బేగం, బొల్లం రామారావు, షేక్ అష్టల్ పాషా, జక్కంపూడి సత్యవతి, యాసమనేని సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

తమ్మడపల్లి గ్రామకంఠం స్వాహా!..

సర్పంచ్-అధికారుల కుమ్మక్కు..

- ఊరు భూమిని రక్షించవలసిన సర్పంచ్ ఏ.... భక్షకుడు అయిన వేళ?
- సరైన అనుమతులు లేకుండానే పనులు ప్రారంభమా..??
- అధికారులు, సర్పంచ్, వెంచర్ నిర్వాహకుల సిండికేట్..
- సర్వే నెంబర్ 80పై అనేక అనుమానాలు..
- బాలమ్మ, మైసమ్మల గుడి గర్భాలను తొలగిస్తారా..?
- గుళ్లూ-గోపురాలకూ తప్పని కబ్జా
- ఇరిగేషన్ కాలువలు కనుమరుగు.. మట్టితో మూసివేత?
- ఊరి మధ్యలో ఉన్న వెంచర్కు చుట్టు కంచెందుకు... ఊరి రోడ్లన్నీ మూసివేత
- గ్రామ పాలకవర్గానికి అధికారులకు భారీగా డబ్బులు అందాయని గ్రామ ప్రజల ఆవేదన..?

మర్రిగూడ, మే 22 (జనంసాక్షి)
ఊరు భూమిని రక్షించవలసిన సర్పంచే భక్షకుడు అయ్యాడనే తీవ్ర ఆరోపణలతో తమ్మడపల్లి అట్టుడుకుతోంది. అధికారులు, సర్పంచ్, వెంచర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి గ్రామకంఠం భూమిని స్వాహా చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 80లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ పనులను ప్రారంభించారు. ఈ సర్వే నెంబర్‌పై పూర్వకాలం నుండి అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ సర్వే నెంబర్‌లో గ్రామకంఠం భూమి ఉందని, అందుకే ఇందులో పూర్వకాలం నాటి బాలమ్మ, మైసమ్మ దేవాలయాలు ఉన్నాయని, గతంలో పాత ఊరు కూడా ఈ సర్వే నెంబర్‌లోనే ఉందనేది గ్రామస్తుల వాదన.

రక్షకుడే భక్షకుడైతే ఎలా?:
గ్రామకంఠం భూమిని కాపాడాల్సిన సర్పంచే వెంచర్ నిర్వాహకులతో కుమ్మక్కై ఊరి ఉమ్మడి భూమిని ప్లాట్లుగా మార్చేస్తున్నారని ఆరోపణ. 'రక్షకుడే భక్షకుడైతే ఎలా?' అని ప్రజలు సర్పంచ్‌ను నిలదీస్తున్నారు.

అధికారుల అండదండలు:
గ్రామకంఠాన్ని 'పట్టా భూమి'గా మార్చే కుట్రకు సహకరిస్తున్నారని, గ్రామ పాలకవర్గానికి, అధికారులకు భారీగా డబ్బులు అందాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలమ్మ, మైసమ్మల గుడి గర్భాలను తొలగించేందుకు, ఊరి బురుజుకు సంబంధించిన భూమిని కూడా ఆక్రమించి బురుజు చుట్టూ తిరగకుండా కంచెను ఏర్పాటు చేయడం గుళ్లూ- గోపురాలకూ కబ్జా తప్పడం లేదని భక్తులు వాపోతున్నారు.

పర్యావరణ విధ్వంసం - ఊరి దిగ్బంధం:
వెంచర్ పేరుతో వందేళ్ల చెట్లను నరికి, తాగునీటి బావులను, ఇరిగేషన్ కాలువలను మట్టితో మూసేసి ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. ఊరి మధ్యలో ఉన్న వెంచర్‌కు చుట్టూ కంచె వేసి ఊరి రోడ్లన్నీ మూసివేశారు. సామాన్యుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు.

సర్వే నెం.80 చిక్కుముడి:
వివాదాస్పద సర్వే నంబర్ 80 పట్టా భూమా? లేక గ్రామకంఠం భూమా? అనేది తేల్చకుండానే రియల్ దందా షురూ చేశారు. అధికారుల అండదండలు లేకుండా సరైన అనుమతులు లేకుండానే పనులు ఎలా ప్రారంభమయ్యాయి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల డిమాండ్:
"గ్రామ పాలకవర్గానికి, అధికారులకు భారీగా డబ్బులు అందాయనే. కబ్జా చేసిన గ్రామకంఠం భూమిని స్వాధీన పరుచుకోవాలని కాలనీ లింక్ రోడ్లకు వెంచర్ రోడ్డులను అనుసంధానం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నివాళులర్పించిన టిజిఐడిసి చైర్మన్

కల్లూరు మే 22(జనంసాక్షి)
కల్లూరుమున్సిపాలిటీ పరిధిలోని జిడిపి పల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనం రోడ్డుపై ఉన్న పశువును ఢీకొనటంతో గండ్ర ఉపేందర్‌అనే యువకుడు తీవ్ర గాయాలపాలై మృతి చెందిన సంఘటన జరిగింది బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ శివారు రావికంపాడు గ్రామానికి చెందిన గండ్ర ఉపేందర్ శుక్రవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో కల్లూరు నుండి చెన్నూరు ద్విచక్ర వాహనంపై వెళు ృచుండగా జిడిపి పల్లి వద్ద రోడ్డుపై ఉన్న పశువును తప్పించబోయి పశువును ఢీకొని కింద పడటంతో తలకి తీవ్రంగా గాయాలైనాయి. కల్లూరు లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా ఖమ్మం చేరుకునే లోపల మృతి చెందాడు. గండ్ర శ్రీనివాసరావు శ్యామల దంపతులకు ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు రోడ్డు ప్రమాదంతో మృతి చెందడంతో వారి వేదన వర్ణనాతీతంగా మారింది. కుటుంబ సభ్యు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో శవ పంచనామా చేశారు.భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన టీజీఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు తన అభిమాని గండ్ర ఉపేంద్రర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన సమాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న టీజీఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు చెన్నూరు గ్రామం చేరుకొని గండ్ర ఉపేందర్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి

కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్. మట్టూరు జనార్ధన్ , టిఆర్ఎస్ నాయకుడు గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ నల్లజాల కిషోర్, సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి మోహన్రావు, నల్లజాల మంగపతి, తదితరులు ఉన్నారు.

వడదెబ్బకు గురై హమాలి మృతి

ఆర్థిక సహాయం అందించిన సింగిల్ విండో చైర్మన్

తుంగతుర్తి మే 22 (జనంసాక్షి) : వడ దెబ్బ కు గురై హమాలీ మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది, మండల కేంద్రానికి చెందిన చర్ల పెల్లి సోమయ్య (69) రోజు వారి విధుల్లో భాగంగా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పనిచేస్తున్నారు ఈ క్రమంలో వడదెబ్బకు గురై ఆయన అస్వస్థత కుగురి కావడంతో మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మర ణించాడు , దీంతో శుక్రవారం శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశంతో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తాసిల్దార్ దయానందం ఎస్సై క్రాంతి కుమార్ చర్లపల్లి సోమయ్య పార్థివ దేహా నికి నివాళులు అర్పించి వారి భార్యకు తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం తరఫున 10,000 పదివేల రూపాయలు దహన సంస్కారా లకు ఆర్థిక సహాయం అందజేశారు ఈ మేరకు వారు మాట్లాడుతూ వడదెబ్బకు గురై మరణించిన వారికి ప్రభుత్వం తరఫున 4 లక్షల రూపాయలు

ఎక్స్ గ్రేషియా అందజేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ యాదగిరి, ఆర్ ఐ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లింగమూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బాల్య మిత్రులకు పరామర్శలు

ఇద్దరు క్లాస్మేట్ మిత్రులకు వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

కల్లూరు మే22(జనంసాక్షి)
కల్లూరు మండల పరిధిలోని పడమరలోక వరం, కల్లూరు , శాంతినగర్ తదితర ప్రాం తాలకు చెందిన చిన్ననాటి బాల్యమిత్రులు పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న 1984..1985 సంవత్సరం టెన్త్ క్లాస్ క్లాస్మేట్స్ మిత్రులు పలువురు శుక్రవారం పరామర్శించారు

కన్నె కంటి రవికుమార్ గత రెండు సంవత్సరాల క్రితంరోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఖమ్మం, విజయవాడలో మెరుగైనవైద్య సేవలు పొందిన అనంతరం పడమరలోకారం గ్రామంలో ఇంటి వద్ద ఫిజియోథెరపీవైద్య సేవలు పొందుతూ విశ్రాంతి తీసుకుంటు న్నాడు. కల్లూరు పట్టణానికి చెందిన, సయ్యద్ వహాబ్ షుగర్, బిపి, పెరాలసిస్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య సేవలు పొందుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శాంతినగర్ కాలనీకి చెందిన కే శిరోమణి పలు రకాల అనారోగ్య సమస్యలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న సహచర క్లాస్మేట్ మిత్రులు షేక్ ప్యారి, సయ్యద్ నబీ, బొల్లం రామారావు, షేక్ అఫ్టల్ పాషా, జక్కంపూడి సత్యవతి, యాసమనేని సురేఖ తదితరులు వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్య సేవల నిమిత్తం క్లాస్మేట్స్ మిత్రుల ఆర్థిక సహకారంతో 15 వేల రూపాయల నగదును సయ్యద్ వహబ్, అమీరున్ దంపతులకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. అదేవిధంగా శాంతినగర్ కాలనీకి చెందిన కే శిరోమణి అనారోగ్య సమస్యలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేక ఇంటి వద్దనే ఉంటూ కాలం గడుపుతున్నారు. ఈ మేరకు క్లాస్మేట్స్ మిత్రుల ఆర్థిక సహకారంతో వారి గృహానికి వెళ్లి ఆరువేల రూపాయలను వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. క్లాస్మేట్ మిత్రుల అందరి తరపున తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాల్య మిత్రులందరు సంపూర్ణ ఆరోగ్యం తో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేకు అడ్మినిస్ట్రేటివ్ పట్ల అవగాహన లేదు: మాజీ ఎమ్మెల్యే పైళ్ల

○ఎమ్మెల్యే సక్కగా పనిచేస్తే అధికార యంత్రాంగం పనిచేసేది ○జేబులో కత్తర్లు పెట్టుకొని రిబ్బన్ కటింగ్ చేయడమే పనిగా పెట్టుకున్నారు ○ఎమ్మెల్యే అనుభవారహిత్యం వల్లే ధాన్యం మిల్లులకు తరలడం లేదు ○కుంభం పాలనా తీరుపై విరుచుకుపడ్డ పైళ్ల ○30వ తేదీ లోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయకపోతే జాతీయ రహదారిపై ధర్నాకు దిగుతామని హెచ్చరిక

బీబీనగర్ (జనంసాక్షి):
భువనగిరి నియోజకవర్గంలోని అడ్మినిస్ట్రేటివ్ పాలన విధానాల పట్ల ఎమ్మెల్యేకు ఏ మాత్రం అవగాహన లేదని దీంతో అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేయని పరిస్థితి ఏర్పడిందని, ఫలితంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహా దర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ నెల 30వ తేదీలోపు పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు 20 శాతం కూడా కొనుగోళ్లు పూర్తి కాలేదని ఆరోపించారు. 40 రోజులుగా కొనలేని ధాన్యాన్ని మిగిలిన ఎనిమిది రోజుల్లో ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చెప్పిన మాట ప్రకారం 30 తేదీలోపు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని లేనిచో నియోజకవర్గ స్థాయిలో జాతీయ రహదారులు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ రోడ్లపై నిలబడి లారీలను కొనుగోలు కేంద్రాలకు తరలించే వారని, ధాన్యం నిలువల కోసం ఫంక్షన్ హాల్లను సైతం అద్దెలకు తీసుకొని ధాన్యం కాంట వేయించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసామని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు జేబుల్లో కత్తెర్లు పెట్టుకొని రిబ్బన్ కటింగ్ చేయడం తప్ప రైతుల సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు., అకాల వర్షాలు వస్తాయని భయాందోళనలలో రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు అవస్థలు పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోతున్నా అధికారులు మాత్రం కార్యాలయాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. కటింగుల పేరుతో రైతులను బహిరంగంగా దోచుకుంటున్నారని, బస్తాకు అదనంగా రెండు కిలోల ధాన్యం తీసుకుంటూ మిల్లర్లు, మధ్యవర్తులు రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. అక్రమాలను వెంటనే అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే మరోసారి జిల్లా అధికార యంత్రాంగంతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించి లారీల కొరత లేకుండా ఆర్టిఏ అధికారులతో మాట్లాడి కల్లాలలో ధాన్యం కాంట వేయించి సకాలంలో మిల్లులకు తరలించేలా ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పైనే ఉందని, నియోజకవర్గానికి బాస్ అయిన ఎమ్మెల్యే అవగాహన మరింత పెంచుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని హితవు పలికారు. అనంతరం ధర్నా వద్దకు చేరుకున్న తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ధాన్యం కొనుగోళ్ల వివరాలను మాజీ ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డికి వివరించారు. అనంతరం పార్టీ తరఫున వినతిపత్రం అందజేశారు.

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే పైళ్ళ, ధర్నా అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారారని విమర్శించారు. అబద్దాల హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని తన ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు రాష్ట్రంలోని 80% దాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని కేంద్రాలలో ఇంకా 20% దాన్యం కూడా కొనుగోలు జరగలేదని అన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులను ఎక్కడ కూడా తిరిగే పరిస్థితి ఉండబోదని ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని అన్నారు. నోరు తెరిస్తే అబద్ధలు చెప్పే సీఎం కి త్వరలో ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లగారి శ్రీనివాస్, కవిత నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు పిట్టల అశోక్, పురుషోత్తం రెడ్డి, మోహన్ రెడ్డి, లింగయ్య, నాగరాజు రవికుమార్, గణేష్ యాదవ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేరు మహిళలకు కుట్టు మిషన్లలో తొలి ప్రాధాన్యత కల్పించాలి

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మేరు సంఘం వినతి

భువనగిరి, మే22 (జనంసాక్షి)
టైలరింగ్ వృత్తినే ప్రధాన జీవనాధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్న మేరు కుల మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వింగ్ మిషన్ టు ఉమెన్" పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి చొప్పున బీసీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, నిజంగా టైలరింగ్ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న మేరు కుల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మేరు కులానికి చెందిన అనేక కుటుంబాలు తరతరాలుగా టైలరింగ్ వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు పారదర్శకంగా పథకం అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మేరు కుల మహిళలకు టైలరింగ్ ప్రధాన జీవనాధారమని, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ సమస్యపై సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం అధ్యక్షులు కాటారం భాస్కర్, గౌరవ అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొట్టూరి రాజమల్లప్ప, కోశాధికారి కొత్త భాస్కర్, ఉపాధ్యక్షులు కొత్త అంజనేయులు, తుర్కపల్లి మండల మేరు సంఘం అధ్యక్షులు ఆదిమూలం సురేష్ ,దీకొండ వెంకటేష్, కొత్త గణేష్, మేడిగ భాస్కర్, కొండ వీరేందర్ తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

స్వాములవారి లింగోటం గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభం

చౌటుప్పల్ మే 22(జనంసాక్షి)
గ్రామంలో గల ఉదయగిరి కాలనీలో సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ గారి చేతుల మీదుగా వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సర్పంచ్ ఎన్నికల హామీలలో భాగంగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండడమే మా లక్ష్యం అని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో మునుముందు ప్రజలకిచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ్య, స్థానిక వార్డు మెంబెర్ రాదారపు సత్తయ్య, పంచాయతీ పాలకవర్గం, మాజీ వైస్. ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో వైస్. చైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవస్థానం చైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి కృష్ణ, యూత్ అధ్యక్షులు చొప్పరి సాయి కుమార్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ గంగాపురం నరహరి, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, ఆకుల మదు, ఆకుల శ్రీనివాస్, ఆకుల రవి, ఉప్పు వీరయ్య, ఉప్పు నర్సింహా, ఉప్పు చిన్ని కృష్ణ, పిట్టల సధానందం, ఆకుల మధు ఢిల్లీ జనార్దన్ రెడ్డి నాగయ్య, తూర్పింటి ఎల్లయ్య తూర్పింటి రమేష్ ఢిల్లి నాగరాజు రెడ్డి శ్రీకాంత్ బతరాజు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, స్థానిక కాలనీ ప్రజలు, మహిళలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం మే 22 (జనంసాక్షి):
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మండలానికి మంజూరు అయిన రూపాయలు 80 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు బడుగు, బలహీన వర్గాలకు ఆరోగ్యపరంగా వైద్య పరంగా ఎంతో ఉపయోగపడుతుందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సామాజిక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని ఉన్నారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరం టొ తు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందు గుల బాలకృష్ణ,కరెంటోతూ బిక్షపతి నాయక్ .కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కురుమిద్ద గోపాలు .చుక్క స్వామి.బాలగోని మల్లేష్ గౌడ్ . ఈద శంకరయ్య. పాను గోతు బాలు నాయక్. వడ్త్య శంకర్ నాయక్. సరిపల్లి సత్యనారాయణ. బద్దుల యాదగిరి. సిరి పంగి బాలకృష్ణ .కురుమిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మునగాల, మే 22(జనంసాక్షి):
మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కాంపాటి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి విజయరాఘవపురం గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య, ఉపసర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. మృతుడు నాగరాజు మేనమామ మేనత్త కత్తి నాగయ్య నాగమణిలకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కౌమార బాలికల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష : డా. కోడి శ్రీనివాసులు

చండూరు, మే 22 (జనంసాక్షి)
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ మున్సిపల్ కేంద్రం లో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక పీ.ఆర్ గెస్ట్ హౌస్ నందు శుక్రవారం ఒక ముఖ్యాంశం చోటుచేసుకుంది. మెప్మా ఆధ్వర్యంలో 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ.. మానవ వికాస దశల్లో కౌమార దశ అతి ముఖ్యమైనదని నొక్కి చెప్పారు. ఈ వయస్సు లో బాలికల్లో అనేక శారీరక, మానసిక మార్పులు చోటుచేసుకుంటాయని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. సరైన పోషకాహారం, ఆరోగ్య అవగాహన ద్వారానే మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి, కటకం రమేష్ మాట్లాడుతూ బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ఇలాంటి హెల్త్ క్యాంపులను ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు అందించే తగు సూచనలు, సలహాలను పాటించాలని బాలికలకు వివ రించారు. ఈ హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, కొన్రెడ్డి మధు, కటకం రమేష్ లతో పాటు వైద్య నిపుణులు డా. రాజు, డా. జెస్సి, మెప్మా టి.ఎమ్.సి ఎన్. సరిత, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు ఆర్పీలు పెద్ద సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్యాంపునకు వచ్చిన కౌమార బాలిక లకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, అవసరమైన సూచనలు అందజేశారు.

ప్రీ-ప్రైమరీ స్కూళ్లను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలి

అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలు నిలిపివేయాలి : దాసరి పాండు

భువనగిరి, మే 22 (జనంసాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ప్రీ–ప్రైమరీ స్కూళ్లను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం (ఔఇఖ) పేరుతో అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం, మౌలిక సదుపాయాల కొరత, టీచర్లు మరియు ఆయాలకు సరిపడ వేతనాలు లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. అదే విధంగా ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కార్మిక చట్టాల అమలు వంటి కనీస హక్కులు కూడా కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రీ–ప్రైమరీ స్కూళ్లను ప్రవేశపెట్టడం ద్వారా ఇప్పటికే పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి టీచర్లు, ఆయాలపై ఒత్తిడి తీసుకురావడం తప్ప వారి సంక్షేమం పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి ప్రీ–ప్రైమరీ స్కూళ్లను అంగన్‌వాడీ కేంద్రాలకే అప్పగించి, అంగన్‌వాడీ టీచర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, నాయకులు వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బలు సంభవించే అవకాశం

జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గాజుల చంద్రశేఖర్

తుంగతుర్తి మే 22 (జనంసాక్షి)
అధిక ఉష్ణోగ్రతల వల్ల వేసవికాలంలో ప్రజలు వడదెబ్బల బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ గాజుల చంద్రశేఖర్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో గురువారం మండల కేంద్రానికి చెందిన చర్లపల్లి సోమయ్య వడదెబ్బకు గురై మరణించడంతో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బల నివారణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అత్యవసర పరిస్థితులు మినహా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు తరచూ నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తలనొప్పి, అధిక చెమటలు, నీరసం, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వడదెబ్బల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండటం ద్వారా వడదెబ్బలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ సతీష్ కుమార్, సీహెచ్ఓ శ్రీనివాస్ రాజ్, హెచ్ఈఓ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, గాజుల సోమన్న, యాదగిరి, చారి, ఏఎన్ఎంలు భారతి, శైలజతో పాటు ఆశా కార్యకర్తలు ఉమ, సునీత పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలులో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యంపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

భువనగిరి, మే 22 (జనంసాక్షి)
వడ్ల కొనుగోలు విషయంలో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ ప్రాథమిక సహకార సంఘం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లావ్యాప్తంగా వడ్ల కొనుగోలు ప్రక్రియ నిర్లక్ష్యంగా సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు ఎలాంటి పొంతన లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఎగుమతి కాక రైతులు రెండు నెలలుగా మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లర్లు ఒక్క లారీ దిగుమతికి ఆరు రోజుల సమయం తీసుకుంటుండటంతో లారీల కొరత ఏర్పడి కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యమవుతోందన్నారు. రైస్ మిల్లర్ల యాజమాన్యం వడ్ల కొనుగోలులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం బృందం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌కు ఫోన్ ద్వారా వివరించినట్లు చెప్పారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అధికారులు రాజకీయ నాయకుల మాదిరిగా ప్రకటనలు ఇవ్వడం తప్ప సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. వడ్ల కొనుగోలు ఆలస్యమవడంతో వాతావరణ మార్పుల కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదన్నారు. రైస్ మిల్లర్లు తమ వైఖరి మార్చుకుని వడ్ల దిగుమతిని వేగవంతం చేయాలని, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి లారీల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగ సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు వనం రాజు, వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, బండి రవితో పాటు రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పూర్తయిన ఆసుపత్రిని ప్రారంభించలేని కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

హాలియా, మే 22 జనంసాక్షి:
హాలియా పట్టణంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో సుమారు మూడు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆసుపత్రిని ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆసుపత్రి ప్రారంభమైతే హాలియా పట్టణంతో పాటు పరిసర ఐదు మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేవని పేర్కొన్నారు. రోజుకు వందలాది మంది రోగులు వైద్యం పొందే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన భవనాన్ని దుమ్ము, ధూళికి వదిలేయడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఆసుపత్రికి కేసీఆర్ పేరు ఉంటుందనే రాజకీయ కారణాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాజకీయ కక్షలతో పాలన సాగిస్తోందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు ఒక్కసారైనా ఆసుపత్రిని సందర్శించలేదని, నియోజకవర్గ ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. తక్షణమే పది నుంచి పదిహేను రోజుల్లో ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సహకార వ్యవసాయ బ్యాంకు అధ్యక్షుడు యడవల్లి విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి, హాలియా పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమ్ కుమార్ అకాల మరణం చాలాబాధాకరం

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

హుజూర్‌నగర్, (జనంసాక్షి):
పట్టణానికి చెందిన డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఇందిరాల ప్రేమ్ కుమార్ అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి, జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ్ కుమార్ మరణం ఇందిరాల శ్రీనివాస్ కుటుంబానికి, డివైఎఫ్ఐకి, పార్టీకి తీరని లోటని అన్నారు. ప్రేమ్ కుమార్ డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడిగా, సిపిఎం పార్టీ సభ్యునిగా ప్రజా సమస్యలపై చురుకుగా స్పందిస్తూ యువజన ఉద్యమాలలో ముందుండి పనిచేశారని అన్నారు. అలాగే ప్రేమ్ కుమార్ కుటుంబ నేపథ్యం కూడా ఉద్యమాలకు అంకితమైన కుటుంబమని తెలిపారు. తండ్రి ఇందిరాల శ్రీనివాస్ మొదటి నుండి సిపిఎం పార్టీ నాయకుడిగా హుజూర్‌నగర్ 10వ వార్డులో పార్టీ బలోపేతానికి, ప్రజాప్రతినిధుల గెలుపుకు కృషి చేస్తూ ప్రజాసేవలో నిరంతరం పాల్గొన్నారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమ కుటుంబం నుంచి వచ్చిన ప్రేమ్ కుమార్ చిన్న వయస్సులోనే దూరం కావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మల్లు నాగార్జున రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం కామ్రేడ్ ఇందిరాల ప్రేమ్ కుమార్‌కు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, టౌన్ నాయకులు శీలం శ్రీను, రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోనా, చిన్నం వీరమల్లు, తురక ఈరయ్య, దుగ్గి వేణు, యోగానంద శ్రీను, సాంబయ్య, శీలం వెంకన్న, పిట్టల నాగేశ్వరరావు, ఇందిరాల నరసింహ, ఉపతల గోవిందు, లక్ష్మమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గోవిందపురంలో క్షయ నిర్ధారణ శిబిరం ఏర్పాటు

❍ దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం
❍ టీబీ ముక్త్ భారత్ లక్ష్యం - 8వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను

హుజూర్ నగర్, (జనంసాక్షి):
టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుజూర్ నగర్ లోని గోవిందపురంలో క్షయ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 8వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను పాల్గొని మాట్లాడుతూ 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. క్షయనిర్ధారణ శిబిరంలో 18 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ చందన్, ఆరోగ్య కార్యకర్తలు బండారు కవిత, సావిత్రి , సంతోషం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

పి.ఏ.పల్లి,మే 22(జనంసాక్షి)
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పిలుపు మేరకు అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద వరి ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మహేందర్,రాజేందర్ రెడ్డి,యాదగిరి, నర్సింహా, శ్రీను, శ్రీను నాయక్,కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో బెల్లి లలితక్క విగ్రహానికి స్థలం ఖరారు

తెలంగాణ ఉద్యమ గాన కోకిలకు ఘన నివాళి : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, మే 22 (జనం సాక్షి)
తెలంగాణ ఉద్యమ గాన కోకిలగా పేరుగాంచిన బెల్లి లలిత విగ్రహ ప్రతిష్టాపనకు భువనగిరి పట్టణంలోని రైతు బజార్ సమీపంలో, అమరవీరుల స్థూపం పక్కన స్థలాన్ని అధికారికంగా ఖరారు చేసినట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు.శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో బెల్లి లలిత తన గళంతో ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని గ్రామాగ్రామాన వ్యాప్తి చేసి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు.తెలంగాణ ఉద్యమం కోసం ఆమె చేసిన ప్రాణత్యాగం మరువలేనిదని పేర్కొంటూ, ఉద్యమ గడ్డ అయిన భువనగిరి నడిబొడ్డున బెల్లి లలిత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రతి తెలంగాణవాది బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సంఘాలు, ఉద్యమకారులు, కళాకారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కూరగాయల మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం పక్కన విగ్రహ ప్రతిష్టాపనకు అందరి ఆమోదంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నెల 26న బెల్లి లలిత 27వ వర్ధంతి సందర్భంగా అదే రోజున విగ్రహ శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. భువనగిరిలో విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించడంపై తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సమన్వయకర్తలు సూర్య ప్రకాష్, జన్ని వెన్నెల, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, కౌన్సిలర్లు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, బెల్లి లలిత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం సాక్షి వార్త కు రంగంలోకి రెవెన్యూ కార్యాలయ సిబ్బంది

❍ గోపాలపురంలో అక్రమ మట్టి దందాపై ఆకస్మిక తనిఖీలు
❍ పత్రికా కథనంతో కదిలిన యంత్రాంగం క్షేత్రస్థాయికి వెళ్లిన రెవెన్యూ టీమ్
❍ మైనర్ డ్రైవింగ్, మట్టి రవాణాదారుల్లో వణుకు

మాడుగులపల్లి,మే 22 (జనంసాక్షి):
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సాగుతున్న అక్రమ మట్టి రవాణా, మైనర్ల చేతికి ట్రాక్టర్ల స్టీరింగ్ అప్పగించిన ఉదంతంపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది పర్యావరణ దోపిడీ, మైనర్ల డ్రైవింగ్ ప్రమాదాలపై పత్రికలో వచ్చిన ఘాటు కథనానికి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించారు ఈ మేరకు తహసీల్దార్ ఆదేశాలతో శుక్రవారం రెవెన్యూ కార్యాలయ సిబ్బంది (రెవెన్యూ సిబ్బంది) నేరుగా గోపాలపురం గ్రామానికి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది గ్రామంలో మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను, రవాణా అవుతున్న మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు పత్రికా కథనంలో పేర్కొన్న విధంగా మైనర్లతో ట్రాక్టర్లు నడిపిస్తున్న వ్యవహారంపై స్థానికులను అడిగి వివరాలు సేకరించారు ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు అధికారుల బృందం స్వయంగా గ్రామానికి రావడంతో మట్టి మాఫియా ప్రతినిధులు, మైనర్లతో పనులు చేయిస్తున్న వాహన యజమానులు అప్రమత్తమై తమ వాహనాలను పక్కకు తప్పించినట్లు సమాచారం ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ గ్రామంలో చట్టవిరుద్ధంగా మట్టి రవాణా చేసినా, కనీస వయస్సు లేని మైనర్ పిల్లల చేత భారీ వాహనాలు నడిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి, బాధ్యులైన వారిపై మైనింగ్ చట్టాలు, మోటార్ వాహనాల చట్టం కింద కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు గ్రామాల్లో ఇలాంటి అక్రమాలు ఎక్కడ జరిగినా వెంటనే రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు

ప్రజా సమస్యలపై జనం సాక్షి అలుపెరగని పోరాటం

గోపాలపురంలో సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన మైనర్ డ్రైవింగ్, మట్టి దోపిడీని సాక్ష్యాలతో సహా వెలుగులోకి తెచ్చి, రెవెన్యూ యంత్రాంగం కదిలేలా చేసిన జనం సాక్షి పత్రికపై గ్రామస్థులు ప్రశంసల జల్లు కురిపించారు పత్రికా కథనం వచ్చిన కొన్ని గంటల్లోనే రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించడాన్ని స్థానికులు స్వాగతిస్తున్నారు.

పెట్రోల్ గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

బిఆర్ఎస్ నాయకులు శ్యామల శ్రీశైలం

గుండాల మే 22 (జనం సాక్షి)
పెట్రోల్ డీజిల్ సిఎన్జి వాణిజ్య ఎల్పిజి గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ గుండాల మండల నాయకులు శ్యామల శ్రీశైలం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మరోసారి ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసిందన్నారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను కేవలం పనులు చెల్లించే కీలుబొమ్మలుగా మాత్రమే చూస్తుందని విమర్శించారు పెట్రోల్ డీజిల్ సిఎన్జి వాణిజ్య ఎల్పిజి ధరల పెంపు వల్ల మధ్యతరగతి కుటుంబాలు చిన్న వ్యాపారులు రావణ కార్మికులు రైతులు దినసరి కూలీలు నష్టపోతున్నారని తెలిపారు రావణ ఖర్చులు పెరగడం వల్ల ప్రతి నిత్యవసరాల వస్తువులు ధర స్వయంచాలకంగా పెరిగి మరింత ద్రవ్యోల్బణం మరింత అధికమవుతుందన్నారు నిరుపేద ప్రజల ప్రయోజనాల కంటే ఆదాయం వసూళ్లు ఎన్నికల రాజకీయాలపైనే బిజెపి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు ఈ వైఫల్యాలను పెట్రోలియం మంత్రి వెంటనే బాధ్యత వహించి ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు